16

**విషయము నెం. 225 :** 85 సం. 1136/86 బి.

విషయము :- విశాఖ నగరాభివృద్ధి సంస్థ - సెక్టారు నెం.12 మువ్వలవానిపాలెంలో స్థలము మార్పిడి గురించి.

---

సర్వే నెం.74లో సెక్టారు-12 మువ్వలవానిపాలెం ఎం.ఐ.జి.ప్లాటు నెం.195,196,197 ఎదురుగా రోడ్డు వేయువలసిన ప్రతిపాదన యున్నది. సర్వే నెం.74లో భూమిని విశాఖ నగరాభివృద్ధి సంస్థ భూ అధిగ్రహణం చేయలేదు. సదరు భూమి యజమాని శ్రీ కొండిపిల్లి సన్యాసి రావు అర్థే విస్తీర్ణము గల ఖాళీ స్థలము మువ్వలవానిపాలెంలో తనకు కేటాయించిన యెడల తన భూమిని విశాఖ నగరాభివృద్ధి సంస్థకు యిచ్చుటకు తమ అంగీకారమును తెలియచేసిరి.

ఆ విధముగా ఎం.ఐ.జి. ప్లాటు 199, 200 లకు ఎదురుగా ఖాళీగా యున్న 181 చ.గ.త్రికోణాకారపు స్థలము తీసుకొని మిగతా భూమి కొరకు చదరపు గజము ఒక్కంటికి రూ.150/- ధర చొప్పున తీసుకొనుటకు, వుడా కార్యదర్శి వారితో జరిపిన చర్చలలో తమ సమ్మతిని తెలియజేసిరి.

కావున సదరు విషయము అనగా శ్రీ కొండిపిల్లి సన్యాసిరావు గారి భూమి ఎం.ఐ.జి. ప్లాటులు 195,196,197 ఎదురుగా గల 259 చ.గజములు స్థలము రోడ్డు వేయుటకు తీసుకొని సదరు స్థలమునకు బదులుగా సెక్టారు-12 మువ్వలవానిపాలెం ఎం.ఐ.జి.199, మరియు 200 ప్లాటులు ఎదురుగా నున్న 181 చదరపు గజములు ఖాళీ స్థలమును శ్రీ కొండిపిల్లి సన్యాసిరావునకు కేటాయించుటకు మరియు మిగతా స్థలమునకై చదరపు గజము ఒక్కంటికి రూ.150/- చొప్పున చెల్లించుటకై కేటాయింపుదారుల సంఘము అనుమతికి సమర్పించడమైనది. సదరు భూమి రిజిష్ట్రేషన్ ఖర్చులు వుడా వారు భరించునట్లు కూడా అనుమతి కోరడమైనది.

225 ఆమోదించడమైనది ·